పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

PADMASHALI YUVAK SANGH, MUMBAI (REGD.)

ఆక్టోబర్ - 2015 - మార్చి - 2016

# పద్మ ప్రకాశం

పద్మశాలి కులబాంధవుల అర్ధవార్షిక పత్రిక










## ధర్మకర్తల సమితి



పాపని సుధర్శన్

ట్రస్టీ - చైర్మన్



వంగరి సత్యనారాయణ

మెనేజింగ్ ట్రస్టీ



బుదారపు రాజారాం

ట్రస్టీ



ఇడం పెంటయ్య

ట్రస్టీ



శ్రీమతి శ్రీపతి సులోచన ఎస్

ట్రస్టీ



ఏలే శ్రీనివాసు

ట్రస్టీ

## కార్యవర్గ సమితి



అనుమల్ల సుభాష్

అధ్యక్షులు



గజం నర్సింహాస్వామి

ఉపాధ్యక్షులు



శ్రీమతి గాడిపల్లి విజయలక్ష్మి

ఉపాధ్యక్షురాలు



కస్తూరి సుధాకర్

ప్రధాన కార్యధర్శి



గంజి వెంకటేశ్వర్లు

సహాయ కార్యధర్శి



పేర్ల కిరణ్

సహాయ కార్యధర్శి



శ్రీమతి సీతా రాధా

సహాయ కార్యధర్శిని



మహేశ్వరం చంద్రశేఖర్

కోశాధికారి



గంజి హరిగోవింద్

సహాయ కోశాధికారి



ఆనబత్తుల ప్రమోద్

కార్యవర్గ సభ్యులు



అంకం వెంకటేశ్వర్లు

కార్యవర్గ సభ్యులు



చెరిపెల్లి కనకప్రసాద్

కార్యవర్గ సభ్యులు



దొంత శ్రీనివాస్

కార్యవర్గ సభ్యులు



గుండు సత్యనారాయణ

కార్యవర్గ సభ్యులు



కర్నాటి వెంకటేశ్వర్లు

కార్యవర్గ సభ్యులు



కోడి చంద్రమౌళి

కార్యవర్గ సభ్యులు



కోమటి ప్రకాశ్

కార్యవర్గ సభ్యులు



పొట్టబత్తిని నరేంద్ర

కార్యవర్గ సభ్యులు

# పద్మశాలి యువక సంఘం, ముంబయి (రిజిస్టర్డ్)

# पद्मशाली युवक संघ, मुंबई (रजिस्टर्ड)

# PADMASHALI YUVAK SANGH, MUMBAI (REGD.)

Plot No. 41, Sadanand Jadhav Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai - 400 014 Tel.: 24133543 / 24109648

E-mail : padmashaliyuvaksangh@gmail.com www.padmashaliyuvaksangh.org

## పద్మ ప్రకాశం

ఆక్టోబర్ 2015 - మార్చి - 2016

సంపుటి - 1 ● సంచిక - 3



**సంపాదకీయ వర్గం**



శ్రీ బుదారపు రాజారాం



శ్రీ తిరందాస్ సత్యనారాయణ



శ్రీ ముశం నారాయణ

**ప్రకాశకులు**

**పద్మశాలి యువక సంఘం**, నాయిగాం



**పాపని సుధర్శన్** - ట్రస్టీ - చైర్మన్



**వంగరి సత్యనారాయణ** - మేనెజింగ్ ట్రస్టీ



**అనుమల్ల సుభాష్** - అధ్యక్షులు



**కస్తూరి సుధాకర్** - ప్రధాన కార్యదర్శి


## సంపాదకీయం

### పద్మశాలి కులభాంధవులకు శ్రీ దుర్ముఖినామ సంవత్సర శుభాకాంక్షలు.

సాధారణమైన వాటికంటే నిర్మాణాత్మకమైన ఆలోచన చాల మంచిది. నూతనంగా ఎన్నుకోబడిన పద్మశాలి యువక సంఘం ధర్మకర్తలు, కార్యవర్గం సంఘ పనులు చేపట్టినది. సంఘానికి ఉపయోగత్మకంగా పని చేయాలని ఒక నిర్ధిష్టమైన ధృక్పదంతో సంకల్పించి దానికి ఒక దిశను నిర్ధేషించి యున్నారు.

ఈ నూతన ధర్మకర్తల సమితి మరియు కార్యవర్గ సమితిలో సంఘానికి పలు సంవత్సరాలు తమ సేవలను అందించిన అనుభవజ్ఞులు, దూరదృష్టి కలిగిన పెద్దలు యున్నారు. నూతనోత్సాహంతో సంఘానికి ఏదో ఒకటి నిర్మాణాత్నకమైన పనులు చాయాలన్న ఉత్సాహం యున్న యువకులు. ఈ రెండు భావాలతో సమ్మెళితమైయున్న బృందం సంఘ వికాస కార్యక్రమాలను ఉన్నత శిఖరాగ్రాలకు చేర్చుతారన్న విశ్వాసం ఉంది.

సంఘ అర్ధవార్షిక పత్రిక "పద్మప్రకాశం" రెండు సంచికలు సర్వాంగ సుందరంగా వెలువడి సంఘానికి ఆణిముత్యంలా నిలిచిందని స్వగౌరవంగా చెప్పుచున్నాము. మూడవ సంచిక ముద్రణలోయుండగా సంఘ త్రైవార్షిక ఎన్నికలు ముందుకు రావటం వలన ఎన్నికల పనులు ప్రాధాన్యత సంతరించుకున్నవి. తత్ కారణముతో మూడవ సంచిక నిర్ణీత సమయానికి ప్రచురించలేక పోయామని విచారించుచు ఈ పత్రికను మీరు సహృదయంముతో ఆదరిస్తారని కోరుచున్నాము....!!!

సంపాదకీయవర్గం...

# ముందు మాట

**సంఘ సభ్యులకు, పెద్దలకు నమస్కారములు !!!**

పద్మశాలి యువక సంఘం జ్ఞాతి పురోభివృద్ధికి సేవ చేస్తు 79 సంవత్సరములు పూర్తి చేసు కొన్నది. ఈ సుధీర్ఘ ప్రయాణంలో సంఘం ఎన్నియో సమస్యలను ఎదుర్కొని వాటిని పరిష్కరిస్తు, నేటి జీవన విధానానికి సరిపోవు విధంగా ప్రగతి కార్యక్రమాలు జరుపుచున్నది. ఈ వికాస కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించుటకు మన సంఘానికి భవ్యమైన భవనం, నాయిగాంలో లాభదాయకంగా సహాయపడినది. ఈ భవనం మనజ్ఞాతి ఔన్నత్యానికి సూచకం, గర్వకారణం, ఈ వాస్తువును నిర్మించిన త్యాగపురుషులైన పూర్వికులకు జోహార్లు అర్పిస్తున్నాము. సమాజంపట్ల వారు కన్న కలలను సాకారము చేయదలిచి సంఘ బాధ్యతలను మేము స్వీకరిస్తున్నాము.

తేది 01.05.2016 రోజున జరిగిన సంఘ ఎన్నికలలో మీ ఆశీర్వాదములతో మమ్ములను గెలిపించి మా పై విశ్వాసాన్ని వెలిబుచ్చినందుకు ధన్యవాదములు !. మాపై విశ్వాసంతో మా కప్పగించిన సంఘ బాధ్యతలను అంకితభావముతో నిర్వహించ గలమని ఇందు మూలంగా తెలియ చేయుచున్నాము.

ఇంతవరకు సంఘంలో అభివృద్ధికై కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించి సంఘ గౌరవాన్ని పెంచిన మాజీ ధర్మకర్తల మరియు కార్యవర్గ సమితుల సభ్యులందరికి ధన్యవాదములు తెలుపుచున్నాము.

సంఘ అభివృద్ధికై ప్రస్తుతం సంఘంలో జరుగుతున్న కార్యక్రమాలను కొనసాగిస్తు మేము ఈ క్రింది పనులు చేయ దలిచినాము.

1. వధూవరుల పరిచయ వేదిక ప్రారంభించుట.
2. జేష్ఠనాగరికులకు ఉచిత కంప్యూటర్ క్లాసులు ప్రారంభించుట.
3. పరాధీనములో యున్న సంఘ గదులను సంఘ పరం గావించుటకు ప్రయత్నములు చేయుట.
4. గ్రాంథాలయాన్ని అధునీకరించుట

పై విధంగా పద్మశాలి యువక సంఘం స్వశక్తిక నిరంతరం సమాజోన్నతి కొరకు కృషి చేస్తూ వివిధ కార్యక్రమాలు జరుపుతూ సంఘ ఆశయాలను నెరవేర్చుకుంటూ, ఉత్సాహవంతులైన యువకులకు తమ యోగ్యతలను, స్వామర్థ్యాలను నిరూపించు కొనుటకు వేదికగా అవకాశం కలిగిస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలుస్తామని సంఘ నియమావళిని అనుసరించుటయే మాధ్యేయమని తెలుపు చున్నాము !!!...

**జై పద్మశాలి** | **జై హింద్**



**పాపని సుధర్శన్**
ట్రస్టీ చైర్మన్

**అనుమల్ల సుభాష్**
అధ్యక్షులు

# పావన కృష్ణవేణి!



**నమామి సుకృతశ్రేణీం కృష్ణవేణీం తరంగిణీమ్**
**యద్వీక్షణం కోటిజన్మకృతదుష్కర్మ శిక్షణమ్ !!**

ఈ అనంత ప్రాణికోటికి నీరు ప్రాణాధారం. ఏ నాగరకత వృద్ధిచెందినా – ఏ హరితవిప్లవం కొనలు సాగినా – ఏ సామ్రాజ్యాలు రూపుదిద్దుకున్నా నదీతీరాలలోనే జరిగాయి. మానవజీవితం నదీమతల్లికదలికలతో ముడి వేసుకున్న దనడంలో సందేహంలేదు.

ప్రాణిసంతతికి తీయని నీరందించి, ఆహారాన్ని సమకూర్చి వాటిజీవనవిధానానికి పాదులు తీసినవే నదులు. జీవనదీ ప్రవాహంవల్లే విశ్వసృష్టి నిరంతరాయంగా సాగుతున్నతనడం సత్యదూరం కాదు. మన హైందవదేశంలో గంగా, యమున, బ్రహ్మపుత్ర, గోదావరి, కృష్ణ, కావేరి వంటి జీవనదులు వేదనాదంగా, ప్రణవరూపంగా ప్రవహిస్తూ భూమిని సస్యశ్యామలం చేస్తున్నాయి.

దయాసింధువైన భగవంతుని కరుణారసప్రవాహాలే నదులు. భూమిపై తాను సృజించిన సర్వభూత ధాత్రి ప్రాణధారణకోసం, భగవంతుడు, తన కరుణను ఈ విధంగా, నిత్యం ప్రవహింప చేస్తున్నాడు. ఆ నదీజలస్పర్శతో పుడమితల్లి పులకించి పరవశించి, పచ్చని పైరుపంటలతో కళకళలాడుతుంది. ఇంత గొప్పనదీమతల్లులను దేవతలుగా ఆరాధించే సంస్కృతి మనది. పరమేశ్వరుడు పరోక్షంగా లేడనీ, మనచుట్టూ ఉన్న ప్రకృతిలోనే ఆయన తన కరుణామయశక్తిని ప్రసరింపజేస్తున్నాడనీ పరిశీలించి, ప్రత్యక్షం చేసుకున్న భవ్యసంస్కృతి మనది.

ప్రతిహైందవుడు ఏ అనుష్ఠానం చేసినప్పటికీ, కలశంలో నీటిని స్వీకరించి, నదులన్నిటినీ స్మరించి, ఆ నీటిలో ఆయా నదీమతల్లులశక్తి విలీనమైనట్లుగా బావించి, ఆ నీటితోనే తేవకార్యాలను చేస్తాడు.

**గంగే చ యమునే కృష్ణే గోదావరి సరస్వతి !**
**నర్మదే సింధు కావేర్యా జలే స్మిన్ సన్నిధింకురు !!**

– అని ఫఠించి, తన సమీపంలో ఉన్న జలంలో సర్వనదుల సాన్నిధ్యాన్ని అనుభవిస్తాం. పురాణాలలో నదులపుట్టుకలకు సంబంధించి చక్కని గాథలున్నాయి. నదీతీరాలలో సుప్రసిద్ధక్షేత్రాలు విలసిల్లాయి. నదులు ఉద్భవించిన తావునుండి, సాగరంలో సంగమించేస్థలంవరకు ఆడుగడుగునా పుణ్యక్షేత్రాలే. ఆసేతుహిమాచలం ఈ నదుల ద్వారానే సమైక్యతాభావం వర్ధిల్లుతోంది.



నదుల పూజాపరంపరలో అత్యంతపవిత్రమైన కార్యం పుష్కరస్నానం. పన్నెండేళ్లకొకసారి చేసే పుష్కరస్నానం, శారీరక, మానసికక్లేశాలను తొలగించి ఆత్మకు, శరీరానికి స్వస్థత చేకూరుస్తుందని మనవారివిశ్వాసం.

కృష్ణవేణీనదీమతల్లికి, బృహస్పతి కన్యారాశిలో ప్రవేశించినప్పుడు పుష్కరం వస్తుంది. ఈ దుర్ముఖవత్సర పుణ్యకాలంలో మన జీవనగంగ – పావనకృష్ణవేణీపుష్కరం జనజీవనచైతన్యాన్ని మరోసారి పల్లవింపజేయబోతోంది. భిన్నభిన్న భాషా సంస్కృతులను, కులమతవర్గవర్ణవిభేదాలకు అతీతంగా బావైక్యతరంగాలలో బంధించి, "భిన్నత్వంలో ఏకత్వాన్ని" పట్టి చూపేది పుష్కరం. పుష్కరతీర్థసంగమంతో – మనభాషా సంస్కృతీ సంప్రదాయాలు సమైక్యజాతీయతకు పునరంకితమవబోతున్నాయి.

సృష్టికి మూలమైన ప్రకృతిని ఆరాధిస్తూ, ప్రకృతి, వికృతి కాకుండా మనిషి ప్రకృతిధర్మాన్ని నెరవేరుస్తున్నంతకాలం, పంచభూతాలు మనిషిని చల్లగా చూస్తాయి. ఇదే జీవనరహస్యం, ఆధ్యాత్మికమర్మం, ధర్మం !!!...

* * *

కవిత శీర్షిక

# విశ్వశాంతి...

యెల్డి సుదర్శన్ పద్మశాలి
09892411067

ఎండ వానల
చలి, ఋతువుల
భారతం, అందరికన్న
అదృష్టమే !
ఎండలే ఎండలు
నీళ్ళులేక
ఎండిపోయిన
డొక్కలు....
వానలు లేక
పంటరాక
వాడిపోయిన
బ్రతుకులు
సుడిగాల్పులు
సునామీలు
వాయుగుండాలు
వానలు వరదలు

అదుపులు తప్పుతున్న
ఋతువులు, దురదృష్టం !
ఈ ఋతువుల...
మార్పులకు కారణలెన్నో
శారీరక, మానసీక
నిత్యవసరాల మార్పులెన్నో
విజ్ఞాన ప్రయోగాల
విషవాయువులు
ప్రకృతి కలూషం
ప్రమాద కరాలెన్నో....
దేశదేశాలలో
అనుబాంబుల
నిలయం, విశ్వమంత
విషవలయం...
అందుకేనేమో !
అంత అయోమయం

అంత రాజకీయం
అంతరంగ యుద్ధం
ప్రపంచ శాంతికి
పరస్పర సంభంధాల...
యజ్ఞియాగాలా...
సాంకేతిక నిషేదాలా...
దారం తెగిన
గాలిపటంలా...
ప్రపంచ మెక్కడికో !
ఏమైతుందో...?
ఆలోచించండి
రక్షించండి
విశ్వశాంతిని
కల్పించండి

* * *

## సంఘ సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గాని మారితే వెంటనే మాకు రాసి పంపండి
- **పద్మ ప్రకాశం** ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు తగిన వాటిని అవసరం వస్తే చిన్న చిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం
- రచనల్లో ఎక్కడా వ్యక్తిగత విమర్శలు, స్త్రీలను కించ పరిచే విధముగా వాక్యాలు, చట్టవిరుద్ధమైన విషయములు ఉపయోగించకూడదు.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్య లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు పొందినట్లయితే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి, అవసరమనుకుంటే ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి
- పత్రికలో తమ ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంఘ కార్యాలయములో సంప్రదించగలరు.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.

### ఈ సంచికలో....

- జరిగిన కార్యక్రమాలు
- జరుగుతున్న కార్యక్రమాలు
- కవితలు, కథలు
- వింతలు విశేషాలు
- వ్యాసాలు.... వార్తలు
- జోక్సు.... కార్టూన్‌లు...

ఇంకా... మీకు నచ్చేవి...
మీరు మెచ్చేవి...!

### ప్రత్యేకత



కోపంతో మాట్లాడితే - గుణాన్ని కోల్పోతారు
అధికంగా మాట్లాడితే - ప్రశాంతతని కోల్పోతారు
అనవసరంగా మాట్లాడితే - అర్థాన్ని కోల్పోతారు
అహంకారంతో మాట్లాడితే - ప్రేమను కోల్పోతారు
అబద్ధాలు మాట్లాడితే - పేరును కోల్పోతారు
ఆలోచించి మాట్లాడితే - ప్రత్యేకతతో జీవిస్తారు

### మంచి మాట

నీకున్నదంతా ఏదో ఒకరోజు ఇచ్చేయాల్సిందే
నీ వెంట ఏదీ తీసుకెళ్ళలేవు
అంచేత ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు
ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే వాడుకో
ఇవ్వడంలోని ఆనందాన్ని
అనుభవించాల్సింది నువ్వే కానీ
నీ వారసులు కాదు.



# పుత్రుని బాధ్యతలు

- ముశం నారాయణ
9930473147

**మనకు జన్మనిచ్చి మనలో రక్తమాంసాదులు నింపి, మల మూత్రాదులను కడిగి, వైద్య సేవలు చేసి, అన్నపానీయాదుల్ని సమకూర్చిపెట్టి, పెద్దజేసి, మాట నేర్పి, విద్యాబుద్ధుల్ని నేర్పించి, ప్రయోజకునిగా చేసిన తరువాత మనకు యుక్త వయస్సు వచ్చినప్పుడు, మనము ఇష్టపడిన అమ్మాయి గురించి ఎన్నో అష్ట కష్టాలు పడి వివాహము కూడ చేసిన వారు మన తల్లిదండ్రులు. వారి పుణ్య ఫలితముగా మనము ఇప్పుడు జీవించి యున్నాము. కావున మనము ఎన్ని జన్మలెత్తిన వారి ఋణము తీర్చుకోలేము.**

నాటి కాలములో అధిక సంతానము యుండెను అయినప్పటికిని వారు అందరిని సమదృష్టిలో చూచి పోషించినారు. ఆ నాటి ఆర్థిక పరిస్థితులు చాల క్లిష్ట పరిస్థితిలు యుండెను. అయిన అందరి పెండ్లీలు చేసి వారి బాధ్యతలు నెరవేర్చు కున్నారు. కాని నేటి ఆధునిక యుగములో ఇద్దరు లేక ముగ్గురు సంతానమునకే పరిమితము అయినది,



కొందరు ఈ ఇద్దరి, ముగ్గరి పిల్లలను పోషించడానికి చాల అవస్తలు పడు చున్నారు. దీనికి గల కారణం వీరిలో ఓర్పు, సహనము చాల తక్కువ మరియు కొంత వరకు పరిస్థితుల ఒత్తిడి వలన జరుగు చున్నది.

తల్లిదండ్రులు మనలను పోషించేటప్పుడు ఏలాంటి స్వార్థము లేకుండా ప్రేమతో, ఆప్యాయతతో పోషిస్తారు. చిన్నప్పుడు పిల్లలకు అనారోగ్యము వచ్చినప్పుడు తల్లి తనబిడ్డ కోసం ఉపవాసాలు యుండి, కంటిమీదా కునుకు రాకుండా మేలుకతో యుండి ఎప్పుడు తన బిడ్డ ఆరోగ్యము గురించి ఆలోచించి డబ్బు, శ్రమ, శ్రద్ధ వహించి నప్పుడే ఆ బిడ్డ ఆరోగ్యవంతులు కాగలరు. వీటికి మనము విలువ కట్ట గలమా? ఈ విషయముల పట్ల ఆలోచించినారా ? నా తల్లిదండ్రులు ఎంత కష్టపడితే మేము ఈ స్థితికి ఎదగినాము అని?

పెండ్లి అయిన తరువాత కొందరు తల్లిదండ్రులను నిర్లక్షము చేయుచున్నారు. తల్లిదండ్రులు మనలను పెంచేటప్పుడు నా బిడ్డలు మంచిగా బ్రతకాలని కలలు కంటారు. వారిలో ఏ స్వార్థము ఉండదు. ఎప్పుడు మన మంచి భవిష్యత్తు గురించె ఆలోచన, మనలను ఆ విధముగా పెంచిన వారిని వృద్ధాప్యంలో నిర్లక్షము చేయడం మానవత్వము అనిపించుకోదు.

అప్యాయంగా ప్రతి బిడ్డ ఉదయము లేచి తల్లిదండ్రులను ఒకసారి పలుకరించినచో ఎంతో సంతోష పడగలరు మరియు రాత్రికి అమ్మా, నాన్నా అన్నం తిన్నారా ? మందులు వేసుకున్నారా? అని అడిగి వారితో ఒక 10 నిమిషములు సంతోషంగా కాలక్షేపము చేసి వారి అవసరములు తెలుసుకున్నట్లు అయితే వారికి ఎనలేని ఆనందము కలుగును. తనతోబుట్టువులతో కలిసి మెలసి ఉండి వారి యోగ క్షేమములు కూడ

అప్పుడప్పుడు తల్లిదండ్రులతో చెప్పినచో మరియు వారి కోరికలను అడిగి తెలుసుకున్నప్పుడు ఆ తల్లిదండ్రులు ఆనంద పడుదురు. ఈలాంటి బిడ్డను కన్నందుకు మేము ధన్యులము అయినాము అని తృప్తి పడగలరు. కొందరు పర రాష్ట్రములలో లేక పరదేశములో యున్నట్లు అయితే తప్పకుండా వారమునకు ఒక సారైన ఫోన్ చేసి వారితో ప్రత్యేకముగా మాట్లాడినచో వారి మనస్సుకు చెప్పలేనంత ఆనందము పొందగలరు. నా బిడ్డ నావద్ద లేక పోయిన వారం వారం ఫోన్ చేసి మా యోగ క్షేమములు తెలుసుకుంటాడని ఆనందమును అందరితో పంచుకోగరు.

ఎట్టి పరిస్థితిలలో ఇంటిలోని సభ్యుల నుండి వారికి మనస్సునొచ్చే, కష్టపడె విధముగా చిదరించుకోవడం అనే పరిస్థితులు రాకూండ చూచుకోవలెను. ఈ మధ్యన కొందరు తమ తల్లి దండ్రులను "వృద్ధాశ్రమము" లో చేర్చు చున్నారు. ఇది యెంత వరకు న్యాయము ? మల్లి మేము వారికి ఏమి తక్కువ చేయుచున్నాము ? అని సమర్థించు కుంటున్నారు. నెల నెలకు 10, 15, వెయ్యిల ఖర్చు చేస్తున్నాము అని గొప్పలు చెప్పుకుంటారు. ఆ తల్లిదండ్రుల అత్మ ఎంత ఘోషించు చున్న విషయము వారు అర్థము చేసుకోరు. వృద్ధాప్యము వచ్చినప్పుడు వారికి అప్యాయత మాత్రమే కావలెను. కాని డబ్బు, నగలు అవసరము ఉండదు. మేము ఇందుకేన బిడ్డలను కన్నది, మేము అనాధలము అయినాము అని వారి మనస్సు ఎంతో క్షోబించ గలదు. తల్లిదండ్రులను వేదించే వారు. తమ తప్పు గ్రహించెలోగా వారికి మనశాంతి లేకుండా పోతారు.

ఇది సత్యం కావున ప్రతి బిడ్డలు తల్లిదండ్రులే దైవముగా బావించి వారి మనస్సును కష్టపెట్టకుండా అంతిమ దశలో సేవ చేసిన వారికి పుణ్యము మరియు మన తల్లిదండ్రులకు చేయుచున్న సేవ లను మన పిల్లలు చూచి వారు నేర్చుకో గలరు వారికి రేపు మనకు ఆ విధముగా సేవ చేయ వలెనన్న ఆలోచన రాగలదు. ఇప్పుడు మనము తల్లిదండ్రులను మంచిగా చూడకుంటే రేపు మన పిల్లలు కూడ అదే చేయగలరు. కావున భవిష్యత్తును దృష్టిలో పెట్టుకో గలరని ఆశించు చున్నాము. మనము సమాజములో బ్రతుకు చున్నాము కావున సమాజములో మంచి పేరుతో బ్రతుక వలెను.

తల్లిదండ్రులకు ఒక విజ్ఞప్తి - వయస్సు వచ్చిన కుమారుని కొడుకుగా చూడకుండా ఒక స్నేహితునిగా చూడండి, వారిపైన ఎక్కువగా అంకుశము పెట్టకుండా చూడండి మరియు అతి గారాభము కూడ మంచిది కాదు. కొన్ని కొన్ని సమయములలో వారికి జీవితములో కొన్ని కష్టసుఖాల, ఆర్థిక విషయములు కూడ తెలిసే విధముగా ప్రవర్తించండి, అప్పుడే వారు బాధ్యతను తెలుసుకోగలరు. బాధ్యత తెలియని వారికి అనుభవము కూడ ఎక్కువగా యుండదు. కోడలును కన్న కూతురుగా బావించండి ఆదరించండి. అలాగే కుమారుని ఆర్థిక పరిస్థితులను మరియు కోడలు యొక్క మనస్తత్వములను దృష్టిలో పెట్టుకొని పరిస్థితులకు అనుగుణముగా నడుచు కున్నచో జీవతము సుఖాంతముగా ఉండును...!!!

* * *

## పద్మశాలి కులభాంధవులకు ముఖ్య సూచన

**పద్మశాలి కులభాంధవులారా !!**

మన సమాజం వారు వివిధ ప్రాంతముల నుండి వృత్తి రీత్యా పరప్రాంతం వచ్చి ఆర్థిక పరిస్థితుల వలన నివాస స్థల ప్రభావముచే ముంబయిలో మరియు ఇతర వివిధ స్థలములో ఉద్యోగములు / పనులు చేయుచున్నాము. అందుచేత సమాజములో పరస్పర సంభంధాలు దూరమైనవి ముఖ్యంగా మన పిల్లలకు ఏదో ఒకరకంగా శ్రమించి ఉన్నత విద్యాభ్యాషం చేయించుచున్నాము. కాని వారికి యుక్త వయస్సు రాగానే వివాహ సంభంధ ఆలోచనలు రాగానే మనం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నాము. ఎక్కడెక్కడో తిరుగుచున్నాము, పరిచయాలు పెంచుకుంటున్నాము. అయినను సరియైన సమయములో సంభంధములు చేయలేక ఎన్నో కుటుంబాలు మానసిక వేదనకు గురి అగుచున్న నగ్న సత్యం. ఈలాంటి సంధర్భములో మనకు వదు-వరుల పరిచయ వేదిక అవసరం, ఇపుడు అలాంటి వేదిక మన పద్మశాలి యువక సంఘం నయిగాం దాదార్‌లో ప్రవేశ పెట్టు చున్నాము మరియు సంఘ ఆధ్వర్యములో **"పద్మ ప్రకాశ్"** అను అర్ధవార్షిక పత్రిక ప్రచురింప బడుచున్న విషయం తామందరికి విధితమే కావున సమాజ సభ్యులు ఇట్టి అవకాశం వినియోగించుకొని తమ పిల్లల **పేర్లను పద్మప్రకాశం** పత్రికలో ప్రచురించ గోరువారు పూర్తి వివరములతో తగు రుసుము చెల్లించి నమోదు చేసుకొనగలరు. అధిక వివరములకై సంగ కార్యాలయములో సంప్రదించగలరు.

# జరిగిన కార్యక్రమములు

## తేది 22.10.2015, గురువారము దసరా స్నేహ సమ్మేళనము మరియు శమీ వృక్ష పూజ దృశ్యం





తేది 22.10.2015 గురువారము రోజున దసరా స్నేహ సమ్మేళణ మరియు శమీ వృక్ష పూజ జరిగినది. ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు శమీ వృక్ష పూజ మరియు విజయ దశమి స్నేహ సమ్మేళణము జరుప బడినది. ఈ కార్యక్రమములో సంఘ సభ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయ దశమి స్నేహ సమ్మేళనము దిగ్విజయముగా జరుపబడినది.

## తేది 02.01.2016, శనివారము మధ్యాహ్నం 3.00 గంటలకు మహిళల ఆటల మరియు బాలికల ముగ్గుల పోటీలు





పద్మశాలి యువక సంఘం మహిళా మండలి అధ్వర్యములో తేది 02.01.2016 శనివారము రోజున మహిళా మండలి వారు ముగ్గులపోటీలు మరియు ఇతర ఆటలపోటీలు కూడ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో మహిళలు మరియు బాలికలు ముగ్గుల పోటీలలో మరియు ఆటలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన వారికి సంక్రాంతి పండుగ రోజున బహుమతులు ప్రధానం చేసినారు.



## తేది 03.01.2016, ఆదివారము మధ్యాహ్నం 3.00 గంటలకు మహిళల వంటల పోటీలు





పద్మశాలి యువక సంఘం మహిళ మండలి అధ్వర్యములో తేది 03.01.2016 ఆదివారము, మధ్యాహ్నం 3.00 గంటలకలకు వంటల పోటీలు నిర్వహించనైనది. ఈ కార్యక్రమము సంఘ ధర్మకర్తలు శ్రీ బుధరపు రాజారాం గారిచే ప్రారంభించనైనది. ఇందులో సుమారు 58 మంది మహిళలు, బాలికలు పాల్గొని వంటలలో తమ ప్రతిభను ప్రదర్శించినారు.

## తేది 09.01.2016, శనివారము మరియు 10.01.2016 ఆదివారము క్యారమ్, చెస్ ఆటల పోటీలు





సంఘం క్రీడా సమితి ఆధ్వర్యమున క్యారమ్, చెస్ మరియు వివిధ ఆటలపోటీలు నిర్వహించారు. తేది 09.01.2016 శనివారం మరియు 10.01.2016 ఆదివారం రెండు రోజులు జరిగిన ఈ ఆటలపోటీలలో పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో 6 నుండి 14 వయస్సు వారు, 15 నుండి 18 వయస్సు వారు, 18 పై వయస్సు గలవారిని గ్రూపులుగా చేసి పోటీలు నిర్వహించినారు. సూమారు 110 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని మెనేజింగ్ ట్రస్టీ శ్రీమతి బోగ కళావతి ద్వార దీప ప్రజ్వలనతో ప్రారంభించనైనది. పిల్లలే కాకుండ మహిళలు, పురుషులు మరియు కార్యవర్గ, ధర్మకర్తలసభ్యులు కూడ ఈ ఆటలపోటీలలో పాల్గొన్నారు. పైన తెలుపబడిన క్యారమ్, చెస్ మరియు ఇతర ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు గణతంత్ర్య దినోత్సవము నాడు తేది 26.01.2016 మంగళవారం ఉదయం 9.30 గంటలకు ఇవ్వబడునని సంఘ ప్రదాన కార్యదర్శి శ్రీ కస్తూరి సుధాకర్ గారు తెలిపినారు.

ఇట్టి కార్యక్రమానికి ట్రస్టీ చైర్మన్ ఆనబత్తుల ప్రమోద్, మేనేజింగ్ ట్రస్టీ, మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి భోగ కళావతి ట్రస్టీ సభ్యులు ముశం నారాయణ, పాపని సుధర్శన్, బుధరపు రాజారాం గారు మరియు సంఘ అధ్యక్షులు కోడి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్, సీత రాధ, క్రీడా సమితి చైర్మన్ దేవళ్ళ రామచంద్ర, ఎజ్యుకేషన్ చైర్మన్ దోర్నాల మురళిధర్, కోశాధికారిజిల్లా పురుషోత్తం, బోడ శ్రీనివాసు, సభ్యులు చిలివేరి మహేంద్ర, కైరంకొండ శ్రీనివాసు, లక్షెట్టి రవీంద్ర, మహేశ్వరం చంద్రశేఖర్, మార్గం మల్లేశం మొదలగు వారు పాల్గొని కార్యక్రమమును దిగ్విజయం చేసిరి.

# తేది 15.01.2016, గురువారము సంక్రాంతి సంబరాలు మరియు పసుపు కుంకుమ కార్యక్రమము







సంఘం ఆధ్వర్యములో మహిళా మండలి వారు గురువారము 15.01.2016 రోజున సాయంత్రము 4.30 గంటలకు సంక్రాంతి సంబరాలు, మహిళా సమ్మేళనము మరియు పసుపు కుంకుమ కార్యక్రమము ఘనంగా నిర్వహించ బడినది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఆంధ్ర ఎడ్యుకేషన్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు లీలా కుమార్ భండారు, గౌరవ అతిథిగా ఆంధ్రమహాసభ మహిళా శాఖ మాజీ ఆధ్యక్షురాలు తురగా జయ శ్యామలగారు  హాజరయ్యారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఆటలు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది.

కార్యక్రమములో సాంస్కృతిక కార్యక్రమము, నృత్యగాన కళాప్రదర్శన నిర్వహించనైనది. ఇట్టి సాంస్కృతిక కార్యక్రమమునకు బాల బాలికల నృత్యములచే సభికులనందరిని మైమరపించినారు. అలాగే ఇట్టి కార్యక్రమమునకు సూమారు 400 మంది మహిళలు పాల్గొన్నారు. వచ్చినవారందరికి పసుపు కుంకుమలతో పాటు  కానుకలు ఇవ్వడము జరిగినది.

ఇట్టి కార్యక్రమానికి ట్రస్టీ చైర్మన్ ఆనబత్తుల ప్రమోద్, మేనేజింగ్ ట్రస్టీ, మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి బోగ కళావతి, సభ్యులు ముశం నారాయణ, పాపని సుధర్శన్, సంఘ అధ్యక్షులు కోడి చంద్రమౌళి, సీత రాధ,  క్రీడ సమితి చైర్మన్ దేవళ్ళ రామచంద్ర, ఎజ్యుకేషన్ చైర్మన్ దోర్నాల మురళిధర్, కోశాధికారిజిల్లా పురుషోత్తం, బోడ శ్రీనివాసు, సభ్యులు చిలివేరి మహేంద్ర, కైరంగొండ శ్రీనివాస్








లక్షెట్టి రవీంద్ర, మహేశ్వరం చంద్రశేఖర్, మార్గం మల్లేశం, కార్యదర్శి సీతరాధ, ఆనబత్తుల నిర్మల సభ్యులు సామల కరుణ, కర్నాటి పూర్ణిమ, ఇడం దేవకి, పున్న లావణ్య, కర్నాటి నిర్మల, ఆనబత్తుల విమల, రమ్య, వజ్రమ్మ, వనిత, ఈశ్వరమ్మ మరియు వడ్డెపల్లి త్రివేణి తదితరులు కూడ పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేసినారు.



# తేది 26.01.2016, మంగళవారము గణతంత్ర్య దినోత్సవ వేడుకలు





తేది 26.01.2016 మంగళవారము రోజున గణతంత్ర్య దినోత్సవము రాష్ట్రీయ ధ్వజారోహణము సంఘ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి బోగ కళావతి గారి శుభహస్తములచే జరిగినది. ఈ కార్యక్రమమునకు సంఘ సభ్యులు జ్ఞాతి బాంధవులు విద్యార్థిని, విద్యార్థులు మరియు పద్మశాలి యువక సంఘం ప్రి ప్రైమరి స్కూల్ బాల బాలికలు పాల్గొన్నారు.

అలాగే పద్మశాలి యువక సంఘం ప్రీ-ప్రైమరీ స్కూల్‌లో వివిధ ఆటల-పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మరియు తేది 09/10.01.2016 రోజున జరిగిన క్యారం, చెస్ మరియు ఇతర ఆటల పోటీలలో గెలుపొందిన వారికి సంఘ పధాదికారులతో వారికి బహుమతులు ఇవ్వడము జరిగినది.











## సూర్య భగవాను స్తుతి

సీ॥ బ్రహ్మాది గీర్వాణ పంక్తి యెవ్వానిని
మూడు సంధ్యల యందు మ్రొక్కుచుండు

మౌని సంఘములోకమాన్య కావుమటంచు
ప్రార్థించు నెవ్వాని ప్రతిదినంబు
సర్వార్థ సిద్ధికై సకల సజ్జన కోటి
వినుతించు నెవ్వాని ఘనతర ముగ
నఖిలలోకోపకారార్థి భాస్య జ్యోతి
వెలుగొందు నెవ్వాని వలన దివిని.

గీ॥ అట్టి మహనీయుడైన సంజ్ఞా విభుండు
వినయ మొప్ప భాద్రావతి యనెడి కన్య
నిచ్చి పరిణయ మొనరించె సచ్చరితుడు
బావనాముని వరునకి భాసురముగ

## తేది 26.01.2016, మంగళవారము స్వచ్ఛ భారత్ అభియాన్






సంఘం అధ్వర్యంలో తేది 26.01.2016 మంగళవారము రోజున గణతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వచ్ఛ బారత్ అభియాన్‌పై అవగాహన కల్పిస్తూ ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శిస్తూ స్థానిక పరిసరాల్లో ర్యాలీ నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమములో పద్మశాలి యువక సంఘం ప్రి-ప్రైమరి స్కూలు విద్యార్థులు, సంఘం ధర్మకర్తలు బుధారపు రాజారాం, ముశం నారాయణ, పాపని సుధర్శన్, గాడిపెల్లి గణెష్, ఆనబత్తుల ప్రమోద్, బోగ కళావతి, అధ్యక్షులు కోడి చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు పొన్న శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్,మరియు ఇతర సంఘ సభ్యులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినారు.

## తేది 11.02.2016, గురువారము శ్రీ శివభక్త మార్కండేయ మహాముని జన్మదినోత్సవ వేడుకలు





తేది 11.02.2016 గురువారము రోజున సంఘ ఆధ్వర్యములో మన జ్ఞాతి మూల పురుషులగు శ్రీ శివభక్త మార్కండేయ మహాముని జన్మదిన ఉత్సవాలు కనుల పండుగగా నిర్వహించారు. గురువారం ఉదయం సంఘం అధ్యక్షులు కోడి చంద్రమౌళి ధ్వజారోహణముచేసారు. మార్కండేయుడికి అభిషేకం, గణపతి పూజ, నవగ్రహ పూజ, అష్టదిక్పాలక పూజ, అభిషేకం, హోమం, తదితర భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. హోమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్, సుజాత దంపతుల చేతుల మీదుగా జరిగినది. అలాగే మగ్గం మీద వస్త్రం నేయుట, పద్మశాలీల కులదైవం మార్కండేయ మహాముని పల్లకీ భాజాభజంత్రీలతో, మహిళలు కోలాటం ఆడుతూ, నృత్యాలు చేస్తూ దాదర్ నయిగాం, బోయ్‌వాడ, వడాల మీదుగ సంఘ భవనం వరకు ఊరేగింపు జరిపారు. ఊరేగింపులో మగ్గంపై నేసిన వస్త్రాన్ని పూజలుచేసి మాజి ట్రస్టీ చైర్మన్ శ్రీ తిరందాసు సత్యనారయణ ద్వార వేలం పాట ద్వార సభ్యులకు విక్రయించనైనది. అనంతరం సాయంత్రం 7.30 గంటల నుండి 11.30 గంటల వరకు వందలాది మంది భక్తులకు మహాప్రసాదం (అన్నదానం) వితరణ చేయనైనది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాళిదాస్ కొలంబ్‌కర్‌ను శాలువా, పుష్పగుచ్ఛంతో అధ్యక్షుడు కోడి చంద్రమౌళి సన్మానించారు అలాగే స్థానిక కార్పొరేటర్ సునీల్ మోరే మాజీ కార్పొరేటర్ ముకుంద్ పద్వాల్, ఎన్సీపి నేత అప్ప పాటిల్ పాల్గొని మార్కండేయ మహామునిని దర్శించుకున్నారు.







ఇట్టి కార్యక్రమములో మహిళలు జ్ఞాతి భాంధవులు ఒకే రంగు దుస్తులతో ఊరేగింపులో పాల్గొని మన పద్మశాలి ఐక్యతను చాటినారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఆనబత్తుల ప్రమోద్, మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి బోగ కళావతి, సభ్యులు బుదారపు రాజారాం, ముశం నారాయణ, పాపని సుదర్శన్, గాడిపల్లి గణేష్, కార్యవర్గ సభ్యులు పొన్న శ్రీనివాసులు, మార్గం మల్లేశం, జిల్లా పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు. రాత్రి భక్తులందరు అన్నసంతార్పణములో పాల్గొని శ్రీ మార్కండేయ మహాముని ఆశీర్వాదములు పొందిరి.





## తేది 14.02.2016, ఆదివారము కుటుంభ విహార యాత్ర





సంఘము అధ్వర్యంలో తేది 14.02.2016 ఆదివారము రోజున వసయిలోని మౌంటు రిసోర్టుకు విహార యాత్ర నిర్వహించనైనది. ఇట్టి విహార యాత్రకు సుమారు 9 బస్సులలో 430 మంది పద్మశాలీయులు పాల్గొని ఆనందించారు. సంఘం సభ్యులు రోజంతా ఆటపాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఇందులో సంఘ సభ్యులు వారివారి కుటుంభ సభ్యులు, యువకులు చిన్నారులు జేష్ఠనాగరికులు ఉల్లాసంగా స్విమ్మింగ్ పూల్‌లో ఆనందముగ గడిపినారు. ఈ సందర్భంగా పలు వినోద కార్యక్రమాలు చిన్నారులు, మహిళలు, వృద్దులకై ఆటల పోటీలు నిర్వహించినారు. గెలిచినవారికి బహుమతులు ప్రధానం చేయనైనది. వచ్చిన సభ్యులందరికి ఉదయం ఫలాహారములు, మధ్యాహ్నం భోజనములు మరియు రాత్రి భోజనముల వసతిని కల్పించనైనది.

సాయంత్రము అందరిని వారివారి ఇండ్లకు సురక్షితముగా చేర్పించే ఏర్పాట్లు చేయనైనది. ఈ కార్యక్రమమునకు అధ్యక్షులు కోడి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్, ఉపాధ్యక్షుడు పొన్న శ్రీనివాసులు, కోశాధికారి జిల్లా పురుషోత్తం, కార్యవర్గ సభ్యులు గంజి మల్లేశం, బోడ శ్రీనివాసు, దేవల్ల రామచంద్రం, కైరంకొండ శ్రీనివాసు, లక్షెట్టి రవీంద్ర, మహేశ్వరం చంద్రశేఖర్, ట్రస్టీ చైర్మన్ అనబత్తుల ప్రమోద్, ట్రస్టీ సభ్యులు ముశం నారాయణ, బుధారపు రాజారాం, పాపని సుధర్శన్, అదే విధముగ మాజీ అధ్యక్షులు అనుమల్ల సుభాష్, ఇదం పెంటయ్య, గజం నర్సింహస్వామి, తదితరులు ఇందులో పాల్గొని ఈ కుటుంబ విహార యాత్రను ఘనముగా జరిపినందులకు, ఇందులో పాల్గొన్న సభ్యులందరికి సంఘ ప్రధాన కార్యధర్శి కస్తూరి సుధాకర్ ధన్యవాదములు తెలిపినారు

## తేది 12.03.2016, శనివారము ప్రి-ప్రైమరి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు






సంఘం ఆధ్వర్యములో నడుపబడు ప్రి-ప్రైమరి పాఠశాల,వార్షికోత్సవము తేది 12.03.2016 శనివారము రోజన ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పరేల్‌లోని దామోదర్ థాకర్‌శి నాట్యాగృహ్‌లో ప్రి-ప్రైమరి పాఠశాలవార్షికోత్సవ సంభరాలు ఘనముగా జరిగినవి. స్కూలు మరియు డ్యాన్స్ అకాధమి విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమములో పాల్గొని అందరిని నృత్యం మరియు ఆటపాటలతో ఆనంద పరిచిరి. ఇట్టి కార్యక్రమమునకు సుమారు 260 విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు సుమారు 800 మంది హాజరైనారు. ఇట్టి వార్షికోత్సవమునకు ముఖ్య అతిథిగా **డి. కనకరత్నం, ఐ.పి.ఎస్.,** అడిషనల్ డైరెక్టర్ జెనరల్ ఆఫ్ పోలిస్ (రైల్వే), గౌరవ అతిథులు **శ్రీ పి.ఎస్.శర్మ,** (టైమ్స్ ఆఫ్ ఇండియా) **డి.జి.ఎమ్.** మరియు **శ్రీ జిల్లా గోవర్ధన్** (రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ ఎంప్లాయిడ్ ప్రోవిడెంట్ ఫండ్) గారు విచ్చేసి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు మార్గదర్శనము చేసినారు. ముఖ్య అతిథిగారు శ్రీ కనకరత్నం గారు మాట్లాడుచు ఈ పిల్లలే రేపటి పౌరులు, ఈ చిన్న వయసులో వారికి క్రమశిక్షణ మంచి విద్య ఇచ్చినచో వారి భవిష్యత్తు మరియు దేశ భవిష్యత్తు బాగుపడునని తెలిపారు. అదేవిధముగా గౌరవ అతిథి శర్మ గారు మాట్లాడుతు చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శన చాలా బాగున్నది వీరి భవిష్యత్తు కూడ అదేవిధముగ ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు. జిల్లా గోవర్ధన్ గారు మాట్లాడుతు ఈ పద్మశాలి యువక సంఘం వారు నడుపుచున్న ప్రి-ప్రైమరి స్కూలు ప్రి ప్రైమరి నుండి ప్రైమరి వరకు, అలాగే ప్రైమరి నుండి సెకండ్రి వరకు ఎదుగాలని దీని గురించి ఎటువంటి సహకారము కావలసిన నేను చేయగలనని తెలిపినారు.








ఈ కార్యక్రమములో స్కూల్ ఆటల పోటీలలో, ఫాన్సి డ్రెస్‌లో, చిత్రలేఖనములో మరియు బెస్ట్ స్టూడెండ్ ఆఫ్ ఇయర్ గా ఎన్నికైన విధ్యార్థులకు బహుమతులు ముఖ్య అతిథుల ద్వార ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో విధ్యార్థుల తల్లులు పాల్గొని నృత్యాలు చేయడము విశేషము. ఈ కార్యక్రమమునకు వివిధ సంఘాల పధాధికారులు ప్రతినిధులు హాజరై, స్కూలు చేయుచున్న వివిధ కార్యక్రమముల గురించి ప్రసంగించారు. ముఖ్యంగా ముంబయి ప్రాంతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ సైవ రాములు గారు ఈ సంఘం మరియు స్కూలు దినదినాభివృద్ధి చెందుతు ఇలాంటి కార్యక్రమములు ఎన్నో జరుపుచున్నందున అభినందించారు.

ఈ కార్యక్రమమునకు పద్మశాలి యువక సంఘం ధర్మకర్తల మండలి మెనేజింగ్ ట్రస్టీ శ్రీమతి బోగ కళావతి, ట్రస్టీ సభ్యులు బుధారపు రాజారాం మరియు పాపని సుధర్శన్ గారు మరియు సంఘ సభ్యులు అధ్యక్షులు కోడి చంద్రమౌళి, ప్రధాన కార్యధర్శి కస్తూరి సుధాకర్, ఉపాధ్యక్షులు పొన్న శ్రీనివాసులు, సీతా రాధ, విద్యాశాఖసభ్యులు దోర్నాల మురళీధర్, మహేశ్వరం చంద్రశేఖర్, గంజి మల్లేశం మరియు ఇతర కార్యవర్గ సభ్యులు భోడ శ్రీనివాస్, చిలివేరి మహేంధ్ర, లక్షెట్టి రవీంధ్ర  మార్గం మల్లేశం గారు తదితరులు హాజరైనారు. ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినందుకు పాఠశాల సిబ్బందికి ప్రత్యేక్షంగా మరియు పరోక్షంగా సహాయం చేసిన వారందరికి ప్రధాన కార్యదర్శి ధన్యవాధములు తెలుపుచు కార్యక్రమమును ముగించనైనది.



## తేది 12.03.2016, శనివారము అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

తేది 12.03.2016, శనివారము పద్మశాలి యువక సంఘం, ముంబయి ప్రాంతీయ పద్మశాలి సంఘం సంయుక్తాధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవము ఘనంగ నిర్వహించనైనది. ఇట్టి కార్యక్రమము సాయంత్రము గం॥ 4.30 లకు పద్మశాలి యువక సంఘం హాల్‌లో జరుపనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వొకేట్ జక్క వసుంధర హాజరయ్యారు. ప్రాంతీయ పద్మశాలి సంఘం మహిళా అధ్యక్షురాలు గుంటుక శైలజగారు మార్కండేయ మహాముని చిత్రపటానికి పూలమాల వేసి మహిళా దినోత్సవ వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వసుంధర మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల అభ్యున్నతికై తోడ్పాటు అందించాల్సిందిగా కోరారు. పిల్లలు క్రమశిక్షణతో ఉండేలా మాతృమూర్తులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. శ్రీమతి గుంటుక శైలజ మాట్లాడుతూ సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే మహిళలు అన్నిరంగాల్లో రాణించే విధంగా వారి వారి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అందించాలని వెల్లడించారు. మహిళల ప్రగతికై సంక్షేమ వివిధ కార్యక్రమాలు చేపట్టాలని యువక సంఘం మహిళా అధ్యక్షురాలు భోగ కళావతి అన్నారు. బిఎంసి అధికారి శ్రీ ఆదిత్య బనె మహిళ సంక్షేమం శాఖ వారు, ప్రగతి ఆరోగ్యం తదితర అంశాలపై అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక నాటకాలు, నృత్య ప్రదర్శనలు అందరిని ఆకుట్టుకున్నాయి. ముఖ్య అతిథి వసుంధరను మహిళా మండలి నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో సీతారాధ, దుడుక అనురాధ, మచ్చ సుజాత, చిట్యాల ఉమ, కటుకం విజయ, లక్కబత్తిని స్నేహలత, ప్రమీలా, శంకు శారధ, మామిడి సరోజ, రాయ్‌పెల్లి నీతా తదితరులు పాల్గొని ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేసినారు.

## తేది 08.04.2016, శుక్రవారము, దుర్ముఖినామ సంవత్సర ఉగాది వేడుకలు

తేది 08.04.2016, శుక్రవారము రోజు మన సంఘ అధ్వర్యములో ప్రతి సంవత్సరము మాదిరిగా ఈ సంవత్సరము కూడ సంఘ భవనములో ఉదయము 9.00 గంటలకు దుర్ముఖినామ సంవత్సర ఉగాది మరియు నూతన సంవత్సర వేడుకలు ఘనంగ జరిగనవి. ఇట్టి కార్యక్రమమునకు మన తెలుగు ప్రముఖులు, జ్ఞాతి సభ్యులు, ధర్మకర్తలు, కార్యవర్గ సభ్యులు విచ్చేసి ఉగాది పచ్చడి తీర్థప్రసాదములు స్వీకరించి ఈ కార్యక్రమమును దిగ్విజయం చేసిరి.

## తేది 17.04.2016, ఆదివాము సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు

తేది 17.04.2016 ఆదివారము రోజున రెండవ సంఘ స్థాపన దినోత్సవ వేడుకలు జరుపుకొన్నాము. ఇందులో సంఘ ధర్మకర్తల సమితి మరియు కార్యవర్గ సమితి మరియు ఎన్నికల సమితి సభ్యులు, పద్మశాలి ప్రీ ప్రైమరి టీచర్లు, ముఖ్య అతిథులు, ప్రముఖులు మరియు మహిళమండళి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భమున ధర్మకర్తల మరియు కార్యవర్గ సభ్యులకు వాళ్ల కాలవధి పూర్తి గారించిన కారణమున జ్ఞాపికలు ఇవ్వడము జరిగినది. అదే విదముగా మహిళ మండలివారికి బహుమతలు ఇవ్వటము జరిగినది. ఈ సభకు ముఖ్య అతిథిగా శ్రీ శైవ రాలులు ఉన్నారు. ఇట్టి కార్యక్రమములో అందరు పాల్గొని విజయవంతం చేసినారు.

## మార్కండేయ మహర్షి సత్రమహాక్రతు

శ్రీ రాప్రోలు లక్ష్మిపతి గారు
(మధరకవి, కవికోకిల బిరుదాంకుతులు)
గ్రా॥ మం॥ తా॥ రామన్న పెట
జిల్లా. నల్లగొండ, తెలంగాణ స్టేట్
వారు రచించిన పద్మశాలి వస్త్ర ప్రశంసనుండి

ఉ॥ వచ్చిరి దేవతల్ మునులు వారిజనేత్రుడు మేశ వాకృతుల్
హెచ్చుగు వేద పండితులనేక పురోహిత వర్గమయ్యేడన్
సచ్చరితుల్ యతీశ్వరులు సత్రమహాక్రతు వాచరింపగా
నెచ్చటలేని సద్విభవ మేర్పడె నాముని మందిరంబునన్



మ॥ ఘనమౌనీంద్రుడనంగ బేర్గనిన మార్కండేయుడవ్వారికిన్
విన యూతిధ్య మొసంగి మెచ్చదగు మేల్విందుల్ వినోదంబు
లెల్లను గావించెననేక మౌనులకు నుల్లాసమ్ముతో బిమ్మటన్
ననురూపమ్ముగ జేయనెంచెను మహాయజ్ఞంబు ప్రజ్ఞోన్నతిన్



## తేది 01.05.2016, ఆదివారము పద్మశాలి యువక సంఘం త్రైవార్షిక ఎన్నికలు

మన సంఘమునకు త్రైవార్షిక ఎన్నికలు ఆదివారము తేది 01.05.2016 రోజు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు సంఘములో జరిగినవి. ఈ సారి సంఘ ఎన్నికలు ప్రప్రథమముగా కామన్ బ్యాలెట్ పేపర్ ద్వార జరిపి కంప్యుటర్‌ద్వార ఓట్ల లెక్కింపు జరుప బడునది. ఇట్టి ఎన్నికలకు కమీటి చైర్మన్‌గా శ్రీ తిరందాస్ సత్యనారాయణ మరియు ఎన్నికల ప్రధాన అధికారి శ్రీ జిల్లా గోవర్ధన్, వైస్ చైర్మన్‌గా శ్రీ నోముల నారాయణ, ప్రధాన కార్యదర్శి దుస్స స్వరాజ్యం మరియు కార్యదర్శి సంగిశెట్టి యాదగిరి వీరి అధ్వర్యములో ఇట్టి ఎన్నికలు నిర్వహించ నైనది.

ఆరుగురు (6) ధర్మకర్తల సమితికి గాను 9 మంది అభ్యర్థులు మరియు కార్యవర్గ సమితికి 18 మందికి గాను 35 మంది అభ్యర్థులు పోటి చేయగా ఇందులో 794 మంది సంఘ సభ్యులు (ఓటర్లు) పాల్గొనిరి. త్రైవార్షిక ఎన్నికలు బ్యాలెట్ పేపరు పద్ధతిలో ప్రప్రథమముగా కంప్యూటర్ ద్వార ఓట్ల లెక్కింపు జరుప బడినది.

ధర్మకర్తల సమితికి 5 గురు పురుషులు ఎన్నికై ఒక మహిళా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది. కార్యవర్గ సమితికి 16 మంది పురుషులు 2 ఇద్దరు మహిళలు ఎన్నుకోబడిరి. గెలుపొందిన అభ్యర్థుల నుండి తేది 07.05.2016 శనివారము రోజు ఈ దిగువ పదాధికారులను ఎన్నుకోబడిరి.



**ధర్మకర్తల సమితికై**

శ్రీ పాపని సుధర్శన్ - ట్రస్టీ ఛైర్మన్
శ్రీ వంగరి సత్యనారాయణ - మేనేజింగ్ ట్రస్టీ
శ్రీ బుధారపు రాజారాం - ట్రస్టీ సభ్యులు
శ్రీ ఇడం పెంటయ్య - ట్రస్టీ సభ్యులు
శ్రీ ఏలే శ్రీనివాస్ - ట్రస్టీ సభ్యులు
శ్రీమతి శ్రీపతి సులోచన - ట్రస్టీ సభ్యురాలు

**కార్యవర్గ సమితికై**



శ్రీ అనుమల్ల సుభాష్ - అధ్యక్షులు
శ్రీ గజం నర్సింహాస్వామి - ఉపాధ్యక్షులు
శ్రీమతి గాడిపల్లి విజయలక్ష్మి - ఉపాధ్యక్షురాలు
శ్రీ కస్తూరి సుధాకర్ - ప్రధాన కార్యదర్శి
శ్రీ గంజి వెంకటేశ్వర్లు - సహాయ కార్యదర్శులు
శ్రీ పేర్ల కిరణ్ - సహాయ కార్యదర్శులు
శ్రీమతి సీత రాధ - సహాయ కార్యదర్శురాలు
శ్రీ మహేశ్వరం చంద్రశేఖర్ - కోశాధికారి
శ్రీ గంజి హరిగోవింద్ - సహాయ కోశాధికారి





శ్రీ గుండు సత్యనారాయణ - కార్యవర్గ సభ్యులు
శ్రీ కోడి చంద్రమౌళి - కార్యవర్గ సభ్యులు
శ్రీ చెరిపల్లి కనకప్రసాద్ - కార్యవర్గ సభ్యులు
శ్రీ పొట్టబత్తిని నరేంద్ర - కార్యవర్గ సభ్యులు
శ్రీ ఆనబత్తుల ప్రమోద్ - కార్యవర్గ సభ్యులు
శ్రీ దొంత శ్రీనివాస్ - కార్యవర్గ సభ్యులు
శ్రీ అంకం వెంకటేశ్వర్లు - కార్యవర్గ సభ్యులు
శ్రీ కర్నాటి వెంకటేశం - కార్యవర్గ సభ్యులు
శ్రీ కోమటి ప్రకాశ్ - కార్యవర్గ సభ్యులు




ఎన్నికైనట్లు ఎన్నికల సమితి ద్వార ప్రకటించ బడినది. ఇట్టి ఎన్నికలను ఎంతో ప్రశాంతముగా నిర్వహించినందుకు ఎన్నికల సమితికి అభ్యర్థులు ఆభినందనలు తెలిపారు.

# తేది 21.06.2016,మంగళవారము ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు





సంఘం అద్వర్యంలో అంభిక యోగ కుటీర్ ద్వార 2వ ప్రపంచ యోగ దినోత్సవమును పురస్కరించుకొని ప్రత్యేక యోగ శిభిరాన్ని మంగళవారము తేది 21.06.2016 ఉదయం 7.30 గంటలకు ప్రారంభించనైనది. అంభిక యోగ కుటీర్ వారు గత మూడు సంవత్సరములుగ ప్రతి ఆదివారము యోగ ప్రదర్శన సంఘంలో జరుపుచున్నాము. ఒక బ్యాచ్ 12 వారములు చొప్పున ఇప్పటి వరకు మొత్తం 13 బ్యాచ్‌లు విజయవంతముగా జరిగినది. ప్రస్థుతం పైన పేర్కొనిన రోజు నుండి 14వ బ్యాచ్ సూమారు 56 మందితో ప్రారంబించ బడినది. ఇందులో అంభిక యోగ కుటీర్ యొక్క యోగ గురువులు సారంగి, లింబుతురే, వేణుగోపాల్ గారు మరియు ఇతర యోగ గురువులు పాల్గొన్నారు. యోగ ద్వార జ్ఞాపకశక్తి, అజీర్ణ నివారణ మనశ్శాంతి లభించునని సాధకులు తెలిపినారు. ఈ యోగ మన భారత దేశం ప్రపంచములోనె ప్రఖ్యాతి కలిగినదని తెల్పినారు. ఈ శిబిరానికి ట్రస్టీ చైర్మన్ పాపని సుధర్శన్, ట్రస్టీ సభ్యులు ఇడం పెంటయ్య, శ్రీమతి శ్రీపతి సులోచన మరియు సంఘ అధ్యక్షులు అనుమల్ల సుభాష్, ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్, కోశాధికారి మహేశ్వరం చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు పొట్టబత్తిని నరేంద్ర, గుండు సత్యనారాయణ హాజరైనారు. అధ్యక్షులు మాట్లాడుతు ఆరోగ్యమే మహాభాగ్యం (హెల్త్ ఈజ్ వెల్త్) కాబట్టి సంఘంలో జరుగుతున్న యోగ క్లాసులో పాల్గొని ఈ సదవకాశాన్ని అందరు వినియోగించు కోగలరని కోరినారు. ఈ శిబిరానికి హాజరైన సభ్యులకు యోగ గురువులకు సంఘ ప్రధాన కార్యదర్శి కస్తూరి సుధాకర్ గారు ధన్యవాదములు తెలిపిరి.




## శ్రీలక్ష్మిదేవి ప్రార్థన



సీ॥ మాతల్లి భృగుమౌని మానసపుత్రి
భార్గవీ యతులిత భాగ్యలక్ష్మి
ఇందిరాదేవి పూర్ణేందు బింబోజ్జ్వల
వదన శోభిత కుందరదన పద్మ
రాజలో చనమహా తేజస్వరూపిణి ॥
రమణీయ వికసిత కమల పాణి
యలికుల వేణి నిర్మలవాణి
వైకుంఠ పురనాయకుని రాణి పూవుబోణి

గీ॥ చారుతర దివ్య మణిమయ హారరత్న
మకుట దీపిత త్రైలోక్య మాత! పూత
చరిత! సద్గుణ భరిత! నీ చరణయుగళి
దూళి సోకిన నింటింట శ్రీలు వెలయు ॥

# తేది 21.06.2016, శనివారము స్నేహ సమ్మేళనము







తేది 25.06.2016 శనివారం రోజున నూతనముగా ఎన్నికైన ధర్మకర్తల సమితి మరియు కార్యవర్గ సమితి ఆధ్వర్యములో స్నేహ సమ్మేళనము ఏర్పాటు చేసి ముంబయిలోని వివిధ సంఘాల పధాదికారులను ఆహ్వానించబడినరు. ఇట్టి సమ్మేళనకు హాజరైన ప్రముఖులు నూతనముగా ఎన్నికైన వారిని అభినందించి ఈలాంటి సమ్మేళనములు జ్ఞాతి ఐక్యతకు ఎంతో దోహద పడగలదని వ్యక్తపరిచిరి మరియు ఇట్టి సమ్మేళనకు సంగీత వాయిద్యాలపనతో ప్రేక్షకులను ముగ్ధ పరిచినారు














# ది గ్రేట్ నిజాం రైల్వే



**హైద్రాబాద్ స్టేట్ ఒక ప్రత్యేకం. ఆ పేరు వింటెనే ఘనమైన గతం కండ్లముందే కదుల గలదు. దేశములోనే సుసంపన్నమైన రాష్ట్రములో అన్ని అద్భుతాలే ప్రపంచములో ధనవంతులైన నిజాంల హయాములో ప్రతిది ప్రత్యేకం. నిజానికి అదో దేశం. బ్రిటీస్ వారి వలస నీడకు దూరంగా ఎదిగిన ఆ రాజ్యములో స్వంత పరిపాలన, స్వంత పోష్టల్, స్వంత కరెన్సి, స్వంత ఎయిర్వేస్. అన్ని స్వతంత్రమే. వీటికి తోడు మరో అరుదైన ఖ్యాతిని కూడ నిజాం స్టేట్ స్వంతం చేసుకుంది. అదే స్వంత రేల్వే. అవును ఈ దేశములో స్వంత ధనముతో రైల్వే వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న రాష్ట్రం హైద్రాబాద్ ఒక్కటే.**

హైద్రాబాద్ స్టేట్ రైల్వేది 143 సంవత్సరముల ఘన చరిత్ర. స్వతంత్రానికి ముందు భారత దేశములో యున్నదంత బ్రిటీస్ రైల్వే మాత్రమే దాని పేరు గ్రేట్ ఇండియన్ పెనిన్సుల రైల్వే. కాని ఒక్క హైద్రాబాదు రాష్ట్రములో మాత్రం బ్రిటీసు వారికి సంభంధము లేని స్వంత రైల్వే. అదే నిజాం స్టేట్ రైల్వే. అదే 1870లో పురుడు పోసుకున్నది ఈ సంస్థ. ఈ రైల్వేకు మరొక రికార్డు కూడ యున్నది ప్రపంచములోనే అతిపెద్ద ప్రవేట్ రైల్వే కూడ ఇది తెలంగాణలో ప్రస్తుతం యున్న ప్రధాన లైన్లు స్టేషన్లు జంక్షన్లు అన్ని నిజామ్లు నిర్మించినవే హైద్రాబాదును ఉత్తర దక్షణ భారతమునకు లింకు (సంధానం) చేసే పనులన్ని 19వ శతాబ్దములోనే పూర్తి అయినది. 1951 నాటికి సుమారు 2353 కిలో మీటర్లు రైలు పట్టాలు పరిచింది నిజాం రైల్వే 1857వ సంవత్సరము తర్వాత బ్రిటీసు వాళ్లు హైద్రాబాదును కలుపుతు గ్రేట్ ఇండియన్ రైల్వేను చేయాలని ప్రతిపాదించారు. కాని నిజాం అందుకు ఒప్పుకోలేదు. తన రాజ్యములో బ్రిటీసు వారి చొరపాటును ఆధిపత్యమును అంగీకరించలేదు. అయితే అభివృద్ధికి ఆధునిక రైల్వే అవసరాన్ని గుర్తించిన నిజాం సర్కారు స్వంత రైల్వేను నెలకొల్పాలి అని నిర్ణయించింది. ఈ దేశములో గొప్పపాలకుల్లో ఒకరైన సాలార్ జంగ్ నిజాం. ఈ రైల్వేకు ప్రాణం పోశారు. లండన్ మని మార్కట్ నుండి నేరుగా లోన్ (అప్పు) తీసుకున్నారు 6 శాతం గ్యారంటీ ఇచ్చి మరి మూల ధనాన్ని స్వీకరించారు. ఇండియన్ రూరల్తో సంభంధం లేకుండ డైరక్టు గా లండన్ మని మార్కెట్కు డబ్బు పోవడం ఆ రోజుల్లో పెద్ద సంచ లనము సృష్టించింది. కర్నాటకలో యున్న బ్రిటీసు రైల్వే జంక్షన్ వాడితో అను సంధానం చేసేలా 1871 సంవత్సరములో సికింద్రా బాద్ – వాడి లైను పనులు మొదలయినాయి. 1874 సంవత్సర ములో అక్టోబరు 8న స్టేట్ రైల్వే ట్రాక్పై రైలు పరుగులు పెట్టింది. అదే రోజు ప్రారంభమైనది సికింద్రాబాదు స్టేషన్ మరియు కీలకమైన హైద్రాబాదు కాజీపేట, బెజవాడ లైను కూడ 1891 నాటికి పూర్తి అయినది. దానితో మద్రాసు రాష్ట్రముతో నిజాం స్టేట్కు దగ్గర దారి కలిసింది. బొగ్గు రవాణ కోసం నల్ల బంగారం లోకం సింగరేణి పుట్టినిల్లు ఇల్లందుకు కూడ అపుడే ట్రాక్ వేశారు. 1891 సంవత్సరములో నిజాం స్టేట్ రైల్వే వేసిన బ్రాడ్గేజ్ లైన్ 467 మైళ్లు మరియు 1901 సంవత్సరము వచ్చే సరికి 391 మైళ్ల మీటర్ గేజ్ లైన్సు నిర్మించారు. 1884 సంవత్స రములో నిజాం గ్యారెంటెడ్ స్టేట్ రైల్వే కంపినిగా రూపాంతరం జరిగింది. ఈ సంస్థ తిరిగి 1930 సంవత్సరములో పూర్తిగా హైద్రాబాదు స్టేట్ ఆధీనమునకు వచ్చింది. నిజాం స్టేట్ రైల్వేకు మరొక అనుభంధ సంస్థ యున్నది అదే గోదావరి వ్యాలీ రైల్వే మహారాష్ట్రలోని మన్మాడుతో లింక్ (అనుసందానం) చేసే ఈ ప్రధాన లైను 1897 సంవత్సరములో మంజూరు అయినది. మూడేళ్లలో పనులన్ని పూర్తి అయిన తర్వాత 1900వ సంవత్సరములో



హైద్రాబాదు మన్మాడ్ మధ్యలో రైళ్ళ రాక పోకలు మొదలయ్యావి. దేశ రాజధాని డిల్లీని కలిపే మరో లైన్ కాజీపేట, బలార్ష అత్యంత కీలకమైన లైను పనులు 1921 సంవత్సరములో ప్రారంభమై దశల వారిగా వేగంగా పని పూర్తి అయినది. మరియు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, ఆసిఫాబాద్, కాగజ్ నగర్‌ను అనుసందానం (కనెక్టు) చేస్తు 1928 నాటికి సంపూర్ణముగా వినియోగమునకు వచ్చినది. ఈ మార్గం అదే విధముగా సికింద్రాబాద్ - గద్వాల్ లైను 117 మైళ్ల ఈ లైను 1914 సంవత్సరములో ప్రారంభమై 1916 సంవత్సరము నాటికి ఉపయోగములోకి వచ్చినది మరియు కారేపల్లి కొత్త గూడెం లైను 1925 సంవత్సరము నాటికి పని చేయడం ప్రారంబించినది. ముథ్కేడ్ - అదిలాబాదు లైను 1931 సంవత్సరములో వాడుకలోకి వచ్చినది. అట్లే హైద్రాబాదు నుంచి నలుదిక్కుల పరచుకున్న రైల్వేపట్టాలన్ని నిజాం రాజుల పుణ్యమే. హైద్రాబాద్‌తో సహా పలు జిల్లాలలో యున్న స్టేషన్‌లు, జంక్షన్‌లు ఆనాడు నిర్మించినవే. నిజాం రైల్వేకు యున్న మరో స్పేషాలిటి ఉమ్మడి రైల్వే. రోడ్లు నియంత్రణ వ్యవస్థ. జూన్ 15, 1932వ సంవత్సరములో రోడ్లు - రైల్వేను లింకు చేస్తు జాయింట్ సిష్టంను తయారు చేశారు.

అది దేశములోనే తొలిప్రయోగం. 1930 సంవత్సరములోనే మిచెల్ కార్కిక్ కమేటి దేశములో రోడ్ - రైల్వే రవాణ వ్యవస్థను ఒకే సంస్థ నియంత్రణలో యుంచాలని సిపారసు చేస్తూ నివేధిక ఇచ్చింది. దేశములో ఇతర రాష్ట్రాలకు ఈ సిఫారసు అమలు చేయుటకు సాధ్యం కాలేదు. హైద్రాబాదు స్టేట్ మాత్రం వెంటనే అమలులో పెట్టి అద్భుత ఫలితాలను సాధించినది. మొత్తం దేశానికే ఆదర్శముగా నిలిచింది. నిజాం రైల్వే స్టేట్‌ను 1950 సంవత్సరములో కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సెంట్రల్ రైల్వేలో విలీనం చేశారు మరియు 1966 సంవత్సరము నుండి సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోకి మారి పోయింది కాని సమైక్య రాష్ట్రములో అడుగు ముందుకు కదలలేక చాల అధ్వానముగా తయారైంది. స్వశక్తితో ఒకప్పుడు రైళ్ల వ్యవస్థను నడుపుకున్న మన హైద్రాబాద్‌కు ప్రస్థుత ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో సరియైన విధముగా స్పందించక పోవడం చాలా విచార కరం..!

**సేకరణ - తిరందాసు సత్యనారాయణ**

**9969489858**






# ఇండియా రైల్వే గురించి కొన్ని ముఖ్య విషయములు

ఇండియా నెట్‌వర్క్ విషయములో ఇండియన్ రైల్వే ప్రపంచములో నాలుగవ స్థానములో అన్నింటికంటే పెద్దది. సుమారు 2.50 కోట్ల ప్రజలు ఈ మార్గములో ప్రతిదినం ఉపయోగించు కుంటారు. భారత రైల్వే గురించి ముఖ్యమైన 10 అంశాలు –

1. **విశాల సేవా నెట్‌వర్క్**

ప్రతి దినం 65000 కిలో మీటర్ల దూరం నెట్‌వర్క్ మీద 11000 రైల్లు నడుప బడుచున్నవి.

**2. అన్నింటికంటే ఎక్కువ ఉద్యోగములు**

సుమారు 15 లక్షల మందికి జీవనాధారం కల్పించుచున్నది. ప్రపంచములో 9వ స్థానములో ఈ ఉద్యోగ సంస్థ యున్నది.

**3. అన్నింటికంటే ఎక్కువ దూరం మరియు అన్నింటికంటే దగ్గర దూరం ప్రయాణం**

డిబుగడ్ నుండి కన్యాకుమారి మధ్య నడిచే వివేక్ ఎక్స్‌ప్రెస్ సుమారు 4286 కిలో మీటర్ల దూరం ఉంటున్నది మరియు నాగ్‌పూర్ నుండి అజని మధ్యన నడిచే రైలు సుమారు 3 కిలో మీటర్ల దూరం నడుప బడుచున్నది.

**4. నాన్ స్టాఫ్ ఎక్స్‌ప్రెస్‌లు మరియు అన్ని స్టాఫ్‌లలో ఆగే రైల్లు**

తిరువనంతపురం – నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్, బడోదర నుండి కోటా వరకు మధ్యదూరం 528 కిలో మీటర్లు కేవలం 6.50 గంటలలో ఏ స్టేషన్‌లో ఆగకుండ ప్రయాణించును. ఇది భారత దేశములో స్టాఫ్ లేకుంట అతి ఎక్కువ దూరం ప్రయణించే రైలు మరియు హౌరా (హౌవడా) – అమృత్‌సర్ ఎక్స్‌ప్రెస్ అన్నింటి కంటే ఎక్కువ స్టాఫ్‌లు అనగా 115 స్టేషన్‌లలో ఆగును.

**5. అన్నింటికంటే వేగం మరియు అన్నింటికంటే నిదానమయిన రైలు**

న్యూడిల్లీ – భోపాల్ శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అన్నింటికంటే ఎక్కువ వేగం నడుచును. ఇది గంటకు 150 కీలో మీటర్ల వేగంతో ప్రయాణం చేయగలదు మరియు నీలగిరి ఎక్స్‌ప్రేస్ గంటకు 10 కిలో మీటర్ల వేగంతో అన్నింటికంటే నిదానముగా నడువ గలదు.

**6. అన్నింటికంటే ఆలస్యముగా నడిచే రైలు.**

గువహటి – తిరువనంతపురం ఎక్స్‌ప్రెస్ 10 నుండి 12 గంటల ఆలస్యముతో నడువగలదు. ఇట్టి రైలు ప్రయాణం గమ్యం చేరుటకు సుమారు 65 గంటల సమయం పడుతుంది.

**7. అన్నింటికంటే పెద్దపేరు – అన్నింటికంటే చిన్న పేరు స్టేషన్‌లు**

చెన్నయికి దగ్గర అరకోణం – రేణిగుంట మార్గములో వెంకట నారసిహ్మారాజు వారి పేట అను ఒక స్టేషన్ యున్నది మరియు ఓరిస్సాలో ఝూర్ సుగుడా కి దగ్గర స్టేషన్ ఇబ్ (IB) మరియు గుజరాత్‌లో ఆనంద్‌కి దగ్గర ఓడ్ (OD) అన్నింటికంటే చిన్న పేరు గల స్టేషన్‌లు.

**8 రెండు రాష్ట్రాలలో ఒకే స్టేషన్**

నాగపూర్ రైల్వే స్టేషన్ అలానే యున్నది రెండు రాష్ట్రాల అంతర్గత సీమా వస్తుంది దీనికి అర్ధభాగం మహారాష్ట్ర రాజ్య సీమకు వర్తిస్తున్నది మిగతా అర్ధ భాగము గుజరాత్ రాజ్యసీమకు వర్తిస్తుంది.

**9. రెండు స్టేషన్‌లు ఒకే స్థలము**

మహారాష్ట్రములో అహమ్మద్‌నగర్ జిల్లాలో శ్రీరాంపురం మరియు భేలాపురం అను రెండు స్టేషన్‌లు యున్నవి ట్రాక్‌లు ఎదురెదురుగా యున్నవి.

**10. అన్నింటికంటే పెద్ద ప్రమాదం**

తేది 6 జూన్ 1981లో బీహార్ – భారామతి నదిలో ప్రయాణించే ఒక రైలు పడిపోయినది అందులో సుమారు 800 మంది మరణించారు. ఈ ప్రమాదం రైల్వే ప్రమాదములో అతి పెద్ద ప్రమాదం.

**సేకరణ – తిరందాసు సత్యనారాయణ**

**9969439858**

# మన ఇంటి వంటలు

## బ్రెడ్ పకోడి



**కావల్సినవి పదార్థాలు –**

శనగపిండి – 1 కప్పు
జొన్నపిండి – 1 కప్పు
బఠాణి పిండి – అర కప్పు
మజ్జిగ – 1 కప్పు
బ్రెడ్ – 6 స్లైసులు
కొత్తిమీర – 1 కట్ట
ఉల్లి తురుము – 3 పాయలు
మిర్చి, అల్లం పేస్టు – 2 టీ స్పూన్లు
ఉప్పు – సరిపినంత
రిఫైండ్ ఆయిల్ – సరిపడినంత

**తయారు చేసే విధానం –**

గిన్నెలో శనగపిండి, జొన్నపిండి, ఉల్లి తురుము, అల్లం, మిర్చి పేస్టు, బఠాణి పిండి, ఉప్పుల మిశ్రమాన్ని సరిపడినన్ని నీళ్ళతో కలిపి జారుగా చేసుకోవాలి. బ్రెడ్ స్లైసులు చివర్లు కట్‌చేసి వాటిని మజ్జిగలో ముంచి 2 నిమిషాల తర్వాత నీటిని పిండేయాలి. బ్రెడ్ ముద్దను శనగపిండి మిశ్రమంలో అద్ది ఆపై ఆయిల్‌లో దోరగా వేయించాలి వేడిగా ఉన్నప్పుడే చిల్లీసాస్ లేదా టొమాటొ సాస్‌లతో కలిపి అతిథులకు అందించండి.

## పులిహోర



**కావల్సినవి పదార్థాలు –**

బియ్యం – అర కిలో
శనగపప్పు – రెండు టీస్పూన్లు
వేరుసనగ పప్పు – 50 గ్రాములు
పసుపు – 1 టీ స్పూను
కరివేపాకు – రెండు రెమ్మలు
ఆవాలు – 1 టీ స్పూను,
జీలకర్ర – 1 టీ స్పూను, ఎండు మిరపకాయలు – 4
పచ్చి మిరపకాయలు – 6, నిమ్మకాయలు – 1 (పెద్దవి)
ఉప్పు – తగినంత, నూనె – 4 టీస్పూన్లు

**తయారు చేసే విధానం –**

ముందుగా అన్నంను కొంచెం పలుకుగా వండి వార్చి ఒక పళ్లెంలో పక్కన పెట్టుకోవాలి. తర్వాత పళ్లెంలో ఉన్న అన్నానికి కొంచెం నూనె, పసుపు, ఉప్పులు వేసి అన్నం మొత్తం కలిసేటట్టు కలియబెట్టాలి. ఆ తరువాత మూకెడ తీసుకుని దానిలో నూనెవేసి సెనగపప్పు, వేరుశెనగ గుళ్ళు, జీలకర్ర, పచ్చిమిరపకాయలు, ఎండుమిర్చి కలిపి వేయించాలి. ఇలా వేయించిన తాలింపును ముందుగా కలిపిపెట్టుకున్న అన్నంలో వేసి కలిసేటట్టు అటూ ఇటూ తిప్పాలి. అంతా బాగా కలిసాక నిమ్మకాయ రసం పిండుకుంటే పుల్లపుల్లగా చాలా రుచిగా ఉంటుంది.

---

## ఆలు గోబీ పులావ్



**కావలసిన పదార్థాలు**

బంగాళదుంప ముక్కలు: 3/4కెజీ, కాలీఫ్లవర్ (విడుపించుకొన్నవి) : ఒక టి, బాస్మతి రైస్ : 3 కప్పులు, నెయ్యి : 2 స్పూన్, చెక్క : 1, లవంగాలు : 5, బిర్యానీ ఆకులు : 2, పసుపు : 1/2 స్పూన్, కారం : స్పూన్, ఉప్పు : రుచికి సరిపడా, నూనె : తగినంత.

**తయారు చేసే పద్ధతి**

ముందుగా ప్రెజర్ కుక్కర్ నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో ఇప్పుడు, చెక్క, లవంగాలు, బిర్యానీ ఆకు వేసి తక్కువ మంట మీద కొన్ని నిముషాల పాటు వేగించుకోవాలి. ఇప్పుడు అందులోనే శుభ్రంచేసి కడిగి పెట్టుకొన్న బియ్యాన్ని వేసి మరో రెండు మూడు నిముషాలు వేగించుకోవాలి. తర్వాత అందులోనే కాలీఫ్లవర్, బంగాళదుంప, బియ్యం, పసుపు, కారం, మరియు ఉప్పు, అన్నీ వేసి ఒక నిముషం పాటు వేగించాలి. అన్ని వేగిన తర్వాత అందులో మూడున్నర కప్పు నీళ్లు పోసి, బాగా మిక్స్ చేయాలి. ఇప్పుడు మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేంత వరకూ ఉడికించుకోవాలి. ఉడికిన తర్వాత స్టౌ ఆఫ్ చేసి పది నిమిషాల అలాగే ఉంచి ఆ తర్వాత మూత తియ్యాలి. అంతే ఆలూ గోబీ పులావ్ రెడీ. దీన్ని వేడి వేడిగా వెజి టేబుల్ రైతాతో వడ్డించాలి.

## భారతదేశ ప్రధానులు మరియు వారి కలావది

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | జవహార్‌లాల్ నెహ్రు | - | 15.08.1947 | నుండి | 27.05.1964 |
| 2. | గుల్జర్‌లాల్ నందా | - | 27.05.1964 | నుండి | 06.06.1964 |
| 3. | లాల్ బహుదూర్ శాస్త్రి | - | 09.06.1964 | నుండి | 11.01.1966 |
| 4. | గుల్జర్‌లాల్ నందా | - | 11.01.1966 | నుండి | 24.01.1966 |
| 5. | ఇందిరా గాంధి | - | 24.01.1966 | నుండి | 24.03.1977 |
| 6. | మొరార్జి దేశాయ్ | - | 24.03.1977 | నుండి | 28.07.1979 |
| 7. | చరణ్ సింగ్ | - | 28.07.1979 | నుండి | 14.01.1980 |
| 8. | ఇందిరా గాంధి | - | 14.01.1980 | నుండి | 31.10.1984 |
| 9. | రాజీవ్ గాంధి | - | 31.10.1984 | నుండి | 02.12.1989 |
| 10. | విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ | - | 02.12.1989 | నుండి | 10.11.1990 |
| 11. | చంద్రశేఖర్ | - | 10.11.1990 | నుండి | 21.06.1991 |
| 12. | పి.వి.నరసింహ్మారావు | - | 21.06.1991 | నుండి | 16.05.1996 |
| 13. | అటల్ బీహారి వాజిపాయి | - | 16.05.1996 | నుండి | 01.06.1996 |
| 14. | హెచ్.డి. దేవగౌడ | - | 01.06.1996 | నుండి | 21.04.1997 |
| 15. | ఇంద్రకుమార్ గుజ్రల్ | - | 21.04.1997 | నుండి | 19.03.1998 |
| 16. | అటల్ బీహారి వాజపాయి | - | 19.03.1998 | నుండి | 22.05.2004 |
| 17. | మన్‌మోహన్ సింగ్ | - | 22.05.2004 | నుండి | 26.05.2014 |
| 18. | నరేంద్ర మోది | - | 26.05.2014 | నుండి | ఇప్పటి వరకు |







## శ్రద్ధాంజలి

### కీ॥శే॥ శ్రీ కోమటి అడవయ్య గారు

పద్మశాలి యువక సంఘం మాజీ ఉపాధ్యక్షులు మరియు
మాజీ ధర్మకర్తగా సంఘమునకు తమ సేవలనందించారు
వీరు తేది 27.12.2015 రోజున పరమ పదించినారు

### కీ॥శే॥ శ్రీ తాటికొండ చిన్నయ్య గారు

ముంబయి ప్రాంతీయ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు
మరియు సాగర్ బీడి వర్కు యజమానులు
వీరు తేది 22.01.2016 రోజు పరమ పదించినారు.

### కీ॥శే॥ శ్రీ మాటేటి రాజు గారు

ముంబయి ప్రాంతీయ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు
మరియు ఉపనగర అధ్యక్షులు
వీరు తేది 23.01.2016 రోజున పరమ పదించినారు

పద్మశాలి యువక సంఘమునకు మరియు జాతికి ఎనలేని సేవలు చేసిన కీర్తి శేషులందరికి పేరుపేరున వీరికి పద్మశాలి యువక సంఘం అధ్వర్యమున శ్రాద్ధాంజలి ఘటించు చున్నాము.



**మంచి ఆరోగ్యానికి 5 చిట్కాలు**

**1.రోజుకి ఒక యాపిల్-డాక్టర్ దగ్గరికి వెళ్ళే అవసరం ఉండదు.**

**2.రోజుకి ఒక తులసి ఆకు-క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది**

**3.రోజుకి ఒక నిమ్మకాయ(రసం)-శరీరంలో కొవ్వుని తీసేస్తుంది.**

**4.రోజుకి ఒక కప్పు పాలు-ఎముకలను ధృడంగా ఉంచుతుంది.**

**5.రోజుకి 3 లీటర్ల నీరు-రోగాలు దరి చేరవు**

**(కానీ ఇవి ప్రతిరోజూ చేయవలసినవి,తలచుకుంటే చేయగలము)**

## శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజి గారికి

# అభినందన మందారం



**ఓ పద్మశాలి సంత స్ఫూర్తి ప్రదాతా !!**

ఎందరో మహనీయువతరించిన పవిత్ర భారతదేశంలో తెలంగాణలోని అదిలాబాద్ జిల్లా వాంకిడీ గ్రామములో శ్రీమతి కొండ అమ్మక్క, బాపూజీ గార్ల పురాకృత పుణ్యపలంగా జన్మించి రావులసాహెబ్ గంగపట్నం శ్రీమతి కోకిలాంబ, శ్రీ బాలకిషన్ గార్ల పుత్రకమణి శకుంతలదేవిని పరిణాయమాడి గృహస్థ ధర్మ పరాయణులై ధర్మ సంస్థపనార్థం అవతరించిన అవతారమూర్తివలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న అదర్శిమూర్తి అనురాగ మూర్తి మికివే మా నమస్సువాంజలులు

**పూజ్య బాపూజీ**

మీరు యువకుడిగా ఉన్నప్పుడే హైదారాబాద్ మహానగరంలో నడిబొడ్డు నుందు గల రాజామొహాల్లాలో పద్మశాలి విద్యార్థి వసతి గృహం కోసం చేసిన కృషి మరువలేనిది, మరుపురానిది అట్టి భవనం చివరికి ప్రవర్ధమనమై దేదీప్యమానమై వెలుగొందుచు ఈనాడు సువిశాలమైన మూడంతస్తుల భవనమై విరాజిల్లుతున్నది. అలుపేరుగని నిర్విరామ కృషి వల్ల ఇంతటి మహోన్న భవనాన్ని సమకూర్చిన మిమ్ములకు మన జాతి ఏనాటికి మరువదు.

**మహానే ! చేనేత సహాకార సంఘాల నిర్మాతా !!**

చేనేతోద్యమ పితామహులై ఎన్నో స్వర్ణపతకాలు, గౌరవ పురస్కారాల గ్రహీతులై స్వాతంత్ర్య సంగ్రామయోగ్రగణ్యులైన తెలంగాణ రాష్ట్ర సాధనకై తెగువతో రాజీలేని పోరాటం సాగిస్తున్న అభినవ గాంధీ, వీకివే మా కైమోర్పులు

**దీన జనోర్ధరణా ! మాన్య బాపూజి**

రాజకీయ చరిత్రలో శాసన సభ్యునిగా, డిప్యూటీ స్పీకరుగ, పలు శాఖలలో మంత్రి వర్యులుగా తమ వంతు పాత్ర సమర్ధవంతంగా నిర్వహించి ప్రశంసలనందుకున్న ప్రతిభామూర్తులు మీరు రాజనీతి శాస్త్రకోవిదులు, అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి, జ్యోతిరావ్ పూలే బాటలో పయనిస్తు మహోధ్యమకారులు యువకతకు స్ఫూర్తినిస్తున్న ప్రతిభామూర్తులు, త్యాగనిరతిలో భీష్మాపీతామహులు 1969లో తెలంగాణ రాష్టం కోసం ప్రజా ఉద్యమాన్ని సాగించి ప్రలోభాలకు లొంగకుండ ఉప ముఖ్యమంత్రి పదవిని సైతం తృణపాయంగా నెంచి మంత్రి పదవికి రాజీనామా సమర్పించిన మహోన్నతులు వీకివే మా నమస్సంజులు

**నిత్యాన్న సత్రభవణ నార్మాతా ! అఖిల భారత పద్మశాలి నేతా !!**

తెలంగాణలోని నల్లగొండ జిల్లాలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ యాదగిరి నరసింహాస్వామి పుణ్యక్షేత్రములో, కర్నూలు జిల్లా శ్రీశైల క్షేత్రములో వెలసియున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానములో, ఖమ్మం జల్లా భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్రస్వామి అలయములో, మెదక్ జిల్లాలోని శ్రీనాచగిరి లక్ష్మినర్సింహాస్వామి దేవస్థానము మరియు ప్రస్తుతము విశ్వవిఖ్యాతమై విరాజిలుచున్న తిరుపతి మగాక్షేత్రములో ఏర్పాటు చేస్తున్న అఖిలభారత పద్మశాలీయుల నిత్యన్న సత్రాల భవన నిర్మాణమలలో తమరు నిర్వహిస్తున్న పాత్ర చరిత్రలో చరిస్మరణీయమైనది.

# PADMASHALI YUVAK SANGH PRE-PRIMARY SCHOOL

## పద్మశాలి యువక సంఘం ప్రీ-ప్రైమరి స్కూల్

## पद्मशाली युवक संघ प्री-प्राईमरी स्कूल

41, S. J. Marg, Near Keshar Baug, Naigaum, Dadar (E), Mumbai-400 014. ✆ : 2413 3543 / 2410 9648.

Website : www.padmashaliyuvaksangh.org

E-mail : padmashaliyuvaksangh@gmail.com

*Lamp of Knowledge will light the World*

**Play Group**

**Nursery**

**Junior Kg**

**Senior Kg**

- Pre-Primary School with a Child Psychologist
- Beautiful Interior Painting with Pictures
- Air Conditioned Classroom
- Development Toys & Equipments
- Celebrating All the Festivals & Events
- Teaching Playway method
- -e classes with Audio-Video Technology






**Venkateshwarlu Potlabattini**
**Development Officer**
Mob.: +91 98929 20762

మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!

# శ్రీరామ్ చిట్స్

శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
నం. 4, 5, & 6, రెండవ అంతస్తు, తక్షశిల కో.హౌ.సా. లిమిటెడ్
గోకుల్‌దాస్ మహాదేవ్‌దాస్ పాస్తా రోడ్, చిత్ర సినిమా దగ్గర,
దాదర్ (తూ.), ముంబయి - 400 014.
ఫోన్ - **+91 (022) 4077 9666**



## Shriram Chits

Wise Investments Wise Borrowing

**EMPOWERING PEOPLE THROUGH PROSPERITY**

## Shriram Chits (Maharashtra) Ltd.,

**No. 4,5, & 6, 2nd Floor, Takshashilla CHS Ltd.,**
**Gokuldas Mahadevdas Pasta Road, Near Chitra Cinema**
**Dadar (E), Mumbai - 400 014,**
**Tel.: +91 (022) 4077 9666**